


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 14 అక్టోబర్ 2025

# కూడేరు సిఐ వ్యవహార శైలిపై ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

- కూడేరు సిఐ వ్యవహార శైలిపై ఎస్పీ ఆఫీస్ కు కదం తొక్కిన వైసీపీ శ్రేణులు
- సామాన్య ప్రజల పట్ల కనీస గౌరవం లేని సర్కిల్ ఇన్స్పెక్టర్
- కక్షపూరిత వ్యవహారాలను వైసిపి డిజిటల్ డైరీలో పేరును నమోదు చేస్తాం
- భవిష్యత్తులో ఎక్కడున్నా వదిలే ప్రసక్తే లేదు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి





కూడేరు అక్టోబర్ 13 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వికృత చేష్టలపై ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై విశ్వేశ్వర రెడ్డి సీఐ వ్యవహార శైలిపై బాధితులతో కలిసి సోమవారం రోజున పెద్ద ఎత్తున ర్యాలీతో ఎస్పీ కార్యాలయానికి కదం తొక్కి ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కూడేరు పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు సామాన్య ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా సామాన్య ప్రజల పట్ల ప్రజా ప్రతినిధుల పట్ల గౌరవం మర్యాద లేకుండా వ్యవహరిస్తు వైసిపి సానుభూతిపరులను పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కనివ్వకుండా నియోజకవర్గ తెదేపా పెద్దల ఆదేశాలతో కక్షపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దాంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఒకే పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ ఏకపక్షంగా వ్యవహరించడంతో సామాన్య ప్రజలు పలు సమస్యలపై పోలీస్ స్టేషన్ కే పోవాలంటే ప్రజలు భయపడుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా కూడేరు మండల పరిధిలోని పలు గ్రామాలలో జూదం, నాటు సారా , బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా నడుస్తున్న సిఐ పట్టించుకునే పరిస్థితి లేదని వాటికి మద్దతుగా వ్యవహరిస్తూన్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. అలాగే మండల వ్యాప్తంగా అన్యాయాల అక్రమాలకు జోరుగా సాగుతా ఉన్న పచ్చ పార్టీ మోజులో పడి వాటికి సహకరిస్తున్నారని అందులో మీ వాటా ఎంత ఉందో చెప్పాలంటూ విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. అదేవిధంగా మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో మంత్రి ఊరికి దగ్గర్లో ఉన్న పీఏబీఆర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో ఎటువంటి పర్మిషన్లు లేకుండా ప్రాంతంలో డ్యాం గుట్ట ను కొల్లగొట్టి విచ్చలవిడిగా రాత్రికి రాత్రే.. బెంగళూరు, కర్నూలు లాంటి పట్టణాలకు జోరుగా నల్లరాయిని పోలీస్ స్టేషన్ ముందే తరలిస్తు (నల్ల గ్రానైట్ ) రాయిని విక్రయించి లక్షల లక్షలు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తావున్నా... సీఐ పట్టించుకోకుండా వ్యవహరిస్తుండడంతో సీఐ మీద పలు అనుమానాలు సందేహాలు వ్యక్తమవుతున్నాయని విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. ఈరోజు కళ్ళు ఎదుటే అక్రమ మైనింగ్ కదులుతున్న పట్టించుకునే పరిస్థితి లేదంటే అందులో మీ వాటా ఎంతని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. ఇప్పేరు గ్రామానికి సంబంధించిన సర్పంచ్ ఆగస్టు 15 రోజు కు ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా ఉంటే పంచాయతీ చట్టాలను ధిక్కరిస్తూ పంచాయతీ సెక్రటలను బెదిరించే ధోరణిలో ప్రవర్తించడం ఏంటని గ్రామపంచాయతీలో మట్టిని చూడడానికి నీకు పర్మిషన్ ఉందా అని చెప్పి...జెసిపి ని తెచ్చి పోలీస్ స్టేషన్ లో పెట్టి దళిత ప్రెసిడెంట్ ను ఇష్టం వచ్చినట్లు దురుసుగా ప్రవర్తించడం ఏంటని పంచాయతీరాజ్ చట్టాలను దిక్కరించే హక్కు మీకెవరు ఇచ్చారని వై.విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. అదేవిధంగా ఒక పోలీస్ స్టేషను ఈరోజు తెదేపా తెదేపా కార్యాలయం గా మార్చారని అందుకు నిదర్శనమే మొన్న సిఐ ఛాంబర్ లో జరిగినటువంటి సిఐ రాజు వికృత చేష్టలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలంతా గమనించారని ఆయన అన్నారు. అనంతరం రాష్ట్ర వైసిపి యువనేత ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ సిఐ రాజు వ్యవహార శైలిపై ప్రణయ్ రెడ్డి మండిపడ్డారు. రోజురోజుకు చూస్తా ఉంటే వైసిపి నాయకులు ప్రజలను టార్గెట్ చేసుకొని పోలీస్ స్టేషన్ లోకి రానివ్వకుండా సమస్యను పట్టించుకోకుండా ఏకపక్షంగా సివిల్ పంచాయతీలు చేస్తూ అమాయక ప్రజలను చూసుకొని బెదిరింపుల తో వైసిపి సానుభూతిపరులను తెదేపా పార్టీలో చేర్పించే కార్యక్రమాలు చేపట్టడం ఏంటని వైసీపీ సానుభూతి పరులను, ప్రజలపై అక్రమ కేసులు బనాయించి ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని యువనేత ప్రణయ్ రెడ్డి మండిపడ్డారు. అదేవిధంగా




సిఐ మొన్న అంటా ఉన్నాడంటా....నేను కడుప జిల్లాకి పోతా రాయచోటి జిల్లాకి పోతా... అని అంటా ఉన్నాడటా... సామాన్య ప్రజలపై అక్రమ కేసులు బనాయించి కడప కు పోయిన రాయచోటి పోయిన మీరు ఎక్కడ పోయినా మీ వికృత చేష్టలను వైసిపి డిజిటల్ డైరీలో నమోదు చేసి సస్పెండ్ చేయించే చర్యలు కచ్చితంగా తప్పకుండా చేయిస్తామని ఎక్కడ పోయిన తప్పించుకోలేరని సామాన్య ప్రజల పట్ల కక్షపూరిత వ్యవహరిస్తూ చట్టాన్ని తన చేతిలో తీసుకుని వ్యవహరిస్తే మాత్రం భవిష్యత్తులో వైసిపి డిజిటల్ డైరీ ద్వారా కఠినంగా చర్యలు చేపట్టే కార్యక్రమాలకు మీరు సిద్ధంగా ఉండాలని యువ నేత ప్రణయ్ రెడ్డి మీడియా ద్వారా తెలియజేశారు. సీఐ కూడేరు పోలీస్ పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కూడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినటువంటి పలు అక్రమ కేసులపై ఆయన వికృత చేష్టలపై విచారణ చేపట్టి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని అడిషనల్ ఎస్పీకి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సామాన్య ప్రజలు సీఐ బాధితులు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సిఐ చేసినటువంటి అన్యాయ అక్రమాలను బాధితులతో పాటు అడిషనల్ ఎస్పీకి సిఐ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్న తీరును ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిషనల్ ఎస్పీకి వివరించారు

---

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు కూటమి యమ్.యల్.ఏ.దగ్గుపాటి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలే కాకుండా..చెప్పనివి కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సూపర్ జీఎస్టీ– సూపర్ సేవ్ కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగింది. ఎమ్మెల్యే జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, కార్మిక శాఖ అధికారులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. జిఎస్టి తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు తాము జీఎస్టీ తగ్గిస్తామని ఎక్కడా హామీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అయినప్పటికీ పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత మొట్టమొదట మద్దతు పలికింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 8 వేల కోట్ల రూపాయల భారం పడిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ తగ్గింపు వల్ల మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబులుగా మార్చారన్నారు. కేవలం 5, 18 స్లాబులు మాత్రమే ఉన్నాయన్నారు. దీని వలన ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువులు, కార్లు, వ్యవసాయ రంగ పరికరాలు భారీగా ధరలు తగ్గాయన్నారు. వైద్యరంగంలో ఇన్సూరెన్స్ పూర్తిగా జిఎస్టి నుంచి మినహాయించారని..అలాగే మందుల ధరలు కూడా తగ్గాయన్నారు. ఇది ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం అని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ఇలాంటివి చూ–స్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, డిప్యూటీ కమిషనర్ పావని, ఏసీఎల్ లావణ్య, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రటరీ రంగారెడ్డి, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, బొమ్మినేని శివ, ఇమామ్ హుస్సేన్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుమహిళ నాయకురాలు వడ్డే భవాని, రమాదేవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, గిగ్ వర్కర్స్, అమెజాన్, ఫ్లిప్కార్ట్, రాపిడో, జొమాటో, సిప్లాన్, తదితర కంపెనీల సిబ్బంది వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తాం



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా మారుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 20 మందికి 22లక్షల 17వేల రూ–పాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలను రాష్ట్రంలో మరింత విస్తృతం అయ్యేలా చేస–్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లోనూ లేదా ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క అనంతపురం నియోజకవర్గంలోని ఇప్పటి వరకు మూడున్నర కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రస్తుతం 560 పడకలు మాత్రమే ఉందని...దీనిని 1200 పడకలకు మార్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే డిపిఆర్ లు ప్రభుత్వానికి అందించినట్లు చెప్పారు. వైద్యం కోసం అనంతపురం నగరానికి తెలంగాణ ప్రాంతం నుంచి కూడా వస్తున్నారన్నారు.. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## జీఎస్టీ సంస్కరణల వల్ల కోట్లాదిమందికి లబ్ధి - ర్యాలీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.



రాయదుర్గం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)

కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ద్వారా కోట్లాదిమందికి లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... జీఎస్టీ సంస్కరణల ద్వారా ఏటా దేశంలోని ప్రజానీకానికి సుమారు రూ.2 లక్షల కోట్ల సొమ్ము ఆదా అవుతోందని వివరించారు. ఈ విషయాన్ని అన్ని వర్గాలకు తెలియజేయవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, అట్లాగే వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ పార్టీల కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, రైతులు, ముఖ్యంగా మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మూడు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ కూడా ఇటీవలే రాయదుర్గం వచ్చి అవగాహన కల్పించారన్నారు. ఈనెల 16న

కర్నూలులో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరుతో గొప్ప బహిరంగ సభను నిర్వహించబోతున్నామన్నారు. అందులో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనబోతున్నారనీ తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించే నిత్యవసర వస్తువులతో పాటు తినుబండారాలు, టీవీలు, ఫ్రిడ్జ్, కార్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ వస్తువులు, వ్యవసాయ పరికరాలు తదితరాలు తగ్గింపు ధరలకే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. సాధారణంగా ఎప్పుడు పెరిగే రేట్లు ఈసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో తగ్గడం ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నందున వాటిని భారీ ఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల వెంకటేశులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నక్రిష్ణ , గుమ్మగట్ట మండల ఐ టిడిపి అధ్యక్షులు బిటిపి రవిచంద్ర ,పు–రుషోత్తం, బండి భారతి,పూజారి తిప్పయ్య,వై.వెంకటేశులు, నాయకులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం : మాజీ మంత్రి సాకే శైలజనాథ్



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)

బుక్కరాయసముద్రం మండలం చెదళ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త వన్నూరప్పను అదే గ్రామానికి చెందిన టిడీపీ నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని కుటుంబ సభ్యులు మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్‌ను కలిశారు.తన భర్త వన్నూరప్పపై ఎలాంటి తప్పు లేకపోయినా అక్రమ కేసులు పెట్టి, పదేపదే పోలీస్‌స్టేషన్‌కు రావాలని బెదిరిస్తున్నారని ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు. భయంతో వన్నూరప్ప గ్రామం వదిలి వెళ్లాల్సి వచ్చిందని ఆమె ఆవేదన తెలియజేశారు.స్పందించిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ వెంటనే బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి విషయాన్ని వివరించారు. టిడీపీ నేతలు కక్షపూరితంగా వైఎస్సార్సీపీ కార్యకర్తపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని, ఏదైనా ఉంటే చట్టపరంగా వ్యవహరించాలని, ఎటువంటి వ్యక్తిగత అభియోగాల కోసం ఇలాంటి వేధింపులు ఉంటే ఆచరణ ఆపాలని పోలీసులను కోరారు.వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

AP 4PG 14 10 2025 TUESDAY qxp_Layout 1 14-10-2025 05:49 AM Page 2



## సూపర్ జి ఎస్ టి సూపర్ తగ్గింపుపై అధికారుల బైక్ ర్యాలీ




యాడికి, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
సూపర్ జి ఎస్ టి సూపర్ తగ్గింపుపై మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నుండి బస్టాండ్ సర్కిల్ గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, జీఎస్టీ తగ్గింపుపై ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపు చేశారని తెలిపారు. నాలుగు స్లాబ్ లను రెండు స్లాబులుగా మార్చి రాష్ట్ర ప్రజలకు దాదాపుగా 7000 కోట్లు ఆదా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాసులు, ఏవో నాగేశ్వర్ రెడ్డి, ఎంఈఓ కాశప్ప, ఆర్ ఐ కిష్టప్ప, ఏపీఎం చంద్రశేఖర్, లక్ష్మేంద్ర, శ్రీనివాసులు, సచివాలయ మహిళా పోలీస్ ఇంద్రజ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రాఘవేంద్ర, హేమాద్రి తదితర అధికారులు పాల్గొన్నారు

## బాణసంచా తాత్కాలిక దుకాణాల కోసం స్థల పరిశీలన



యాడికి, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
యాడికి మండలంలో దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా తాత్కాలిక విక్రయ దుకాణాల ఏర్పాటు కోసం అధికారులు స్థల పరిశీలన చేశారు. మండల తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, ఫైర్ అధికారి (సి ఐ ) మోహన్ బాబు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం మరియు రాయలచెరువు గ్రామంలోని రైల్వే సమీప ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. ప్రతి దుకాణం వద్ద ఇసుక, నీరు ఉండాలని, మరియు తప్పనిసరిగా నో స్మోకింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని మొదలైన అన్ని భద్రతా చర్యలను బాణసంచా విక్రయ దుకాణదారులు తీసుకోవాలని సూచించారు. ఈ స్థల పరిశీలనలో ఆర్ ఐ క్రిష్టప్ప, రెవెన్యూ సిబ్బంది మరియు బాణాసంచా విక్రయదారులు ఉన్నారు

## తాడపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా పరిమి శ్రీహరి ప్రమాణస్వీకారం



యాడికి, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
తాడిపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా యాడికి మండలానికి చెందిన పరిమి శ్రీహరి సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిమి శ్రీహరి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పగించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గారికి , యాడికి మండల తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో యాడికి మండలం చందన గ్రామంలో నివాసముంటున్న వలిపి రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, భార్య పార్వతి, కుమారులు సాయినాథ్ రెడ్డి, గణేష్ రెడ్డి కూతురు ప్రశాంతి, అల్లుడు సుధీర్ రెడ్డి మనవరాలు శాన్వి వీరి కుటుంబము అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారని ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. ఎంతో మంది ఆశ్రమంలోనికి వచ్చి అన్నదానం చేస్తున్నారని, ఏ సందర్భము లేకపోయినా అన్నదానం చేయాలని, అందుకే అగాపే ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ భోజనాలు సిద్ధపరిచి కుటుంబమంతా కలిసి అన్నదానము చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిపి లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
ఈ నెల 16న కర్నూల్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి పర్యటనలో భాగంగా జరగనున్న సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు నేడు పరిశీలించారు. ముందుగా కర్నూలు నగరంలో మంత్రుల ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభకు తరలివచ్చే ప్రజలకు భోజన వసతి, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద జరగనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ బహిరంగ సభను ఉమ్మడి కర్నూలు జిల్లా నందు నిర్వహిస్తోందని రాష్ట్ర ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పిలుపునిచ్చారు.

## తాడిపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ గా జనసేన నాయకుడి ప్రమాణ స్వీకారం



యాడికి, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
యాడికి మండలము రాయలచెరువు గ్రామానికి చెందిన జనసేన ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రహీమాన్ తాడిపత్రి వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టరుగా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు అబ్దుల్ రహీమాన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి మరియు యాడికి జనసేన కన్వీనర్ సునీల్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఎంబీఏ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా 6 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నానని, రైతాంగంపైన అవగాహన ఉందన్నారు. తన పరిధి మేరకు మార్కెట్ యార్డు చైర్మన్ మరియు తోటి డైరెక్టర్లతో కలిసి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నాయకులు కిరణ్, నరసింహాచారి, బయప్ రెడ్డి, దూధ్ వలి, మధు ఆచారి, వెంకటేష్, నాగభూషణం, రసూల్, ఇమామ్ అయూబ్, మణికంఠ తదితర జనసైనికులు పాల్గొన్నారు

## అనంతపురం ట్రైన ర్లను అభినందించిన ఇంపాక్ట్ ఫౌండర్ శ్రీ గంపా నాగేశ్వరరావు.



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
11- 10- 25 మరియు 12- 10- 25 రెండు రోజులు సోమాజిగూడ కత్రియ స్టార్ హోటల్ నందు నిర్వహించబడిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ (టీటీటీడబ్లు స్) 241 బ్యాచ్ ఆఫ్లైన్ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ శ్రీ గంపా నాగేశ్వరరావు ,ఐ సి ఐ నేషనల్ హెడ్ బోర్డ్ ఆది నారాయణ రెడ్డి గారు ,ఐసీసీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి రాజేశ్వరి గారు ఇరువై ఏనిమిది రోజుల ఆన్లైన్ మరియు రెండు రోజుల ఆఫ్ లైన్ శిక్షణ పూర్తి చేసుకుని మోటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్లుగా మారిన అనంతపురం జిల్లా కు చెందిన 11మంది ట్రైనర్లను సర్టిఫికెట్ మరియు బ్యాడ్జీలతో సత్కరించి అభినందించారు.
ట్రైనింగ్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఒక నెల లోపల అధికారుల అనుమతితో పది ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,గోల్ సెట్టింగ్,టైమ్ మేనేజ్మెంట్,
కెరీర్ గైడెన్స్,యాంటీ టొబాకో మరియు యాంటీ డ్రగ్స్,పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి, సోషల్ మీడియా అవేర్నెస్ , చదువు పట్ల ఆసక్తిగా ఉండటం మరియు హాబిట్ ఫార్మేషన్ సెల్ ఫోన్ అడిక్షన్వంటి అంశాలపై తరగతులు ఉచితంగా నిర్వహించాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుండి 241-టీటీటీడబ్లు స్ ఇంచార్జి ఎచ్..గురు ప్రసాద్ ఎంఈఓ 2 పెద్దవడుగూరు, మెంటర్ పి. ఆంజనేయులు ఎస్జీ టీచర్-పాల్గొనగాఅనంతపురం జిల్లా చెందిన ప్రముఖ టీచర్ రిసోర్స్ పర్సన్ లు 11 మంది శిక్షణ పూర్తి చేయడం జరిగినది.
1.ఆదిలక్ష్మి పిఎస్ హెచ్ఎం,2. పుల్లయ్య స్కూల్ అసిస్టెంట్ ,3. ఆనంద భాస్కర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ ,4.రామచంద్ర అలేస్కో ఏ.పి.ఎస్.ఎస్ అనంతపురం5. పవన్ కుమార్ ఎస్ జి టీచర్,6.బాబుద్దీన్ ఖాన్ స్కూల్ అసిస్టెంట్,7.శ్రీనివాసరావు స్కూల్ అసిస్టెంట్, 8.అరుంధతి ఎస్జి టీచర్,9. గోవర్ధన్ ఎస్జి టీచర్ 10.మహేష్ ఎస్జి టీచర్ 11 .హేమలత ఎస్ జి టీచర్.
వీరందరూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం తరగతులను నిర్వహించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసా-_మని పత్రికాముఖంగా తెలియజేశారు.

## నకిలీ మద్యంపై 'అనంత'లో వైసీపీ రణభేరి



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
నకిలీ మద్యం తయారీని ఒక పరిశ్రమలా మార్చి, దానిని రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలు హరిస్తున్న టీడీపీ నాయకులు వైఖరి.. కూటమి ప్రభుత్వం మద్యం విధానాలకు వ్యతిరేకంగా అనంతపురం నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీ చేసిన నాయకులు, కార్యకర్తలు
ఎక్సైజ్ శాఖ డీసీ కార్యాలయం వద్ద రెండున్నర గంటల పాటు ధర్నా
డిప్యూటీ కమిషనర్ అందుబాటులో లేరన్న అధికారులు..
డీసీ వచ్చే వరకు కదిలేది లేదంటూ భీష్మించిన నేతలు
డీసీ కార్యాలయంలో లేకపోతే ఇక కార్యాలయం ఎందుకని సూటి ప్రశ్న
నకిలీ మద్యానికి కొమ్ముకాస్తున్న డిప్యూటీ కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు
వైసీపీ నేతలతో ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి మంతనాలు.. ఆందోళన విరమించాలని కోరిన సూపరింటెండెంట్
డిప్యూటీ కమిషనర్ వచ్చే వరకు కదిలేదంటూ రెండున్న గంటల పాటు అక్కడే బైఠాయింపు.. చివరకు కార్యాలయానికి తాళం వేసే ప్రయత్నం వైసీపీ శ్రేణులు
ఆందోళన వద్దకు చేరుకున్న టూటౌన్ సీఐ శ్రీకాంత్.. ఆందోళన చేస్తున్న వారిని అరెస్ట్ చేసే ప్రయత్నం.. కాసేపు వాగ్వాదం
పోలీసుల తీరుపై మండిపడిన వైసీపీ నాయకులు
ఎట్టకేలకు డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య రావడంతో ఆందోళన విరమించి వినతిపత్రం అందజేసిన నాయకులు
నకిలీ మద్యం అరికట్టాలని, విస్తృత తనిఖీలు చేయాలని నేతల డిమాండ్
నకిలీ మద్యంపై తక్షణం సీబీఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్
వైన్ షాపులు, పర్మిట్ గదులు, బార్లలో ఎక్సైజ్ శాఖ తనిఖీలు చేయాలని కోరిన నేతలు
బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపి ప్రజల ప్రాణాలు కాపాడాలని వినతి
నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి..వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్
వైన్‌షాపుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని, వాటిని గుర్తించి అనర్హులను తొలగించాలన్న వైసీపీ నాయకులు
వైఎస్ జగన్ హయాంలో పారదర్శకంగా మద్యం విక్రయాలు జరిగాయి. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించడంతో ఆదాయం కూడా వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేట్‌కు అప్పగించడంతో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.
మద్యం షాపులకు మళ్లీ ప్రభుత్వమే నిర్వహించేలా చొరవ చూపాలి. అదేవిధంగా మద్యం విక్రయాల వేళలు తగ్గించాలని వైసీపీ నేతల డిమాండ్
బడి, గుడి, పబ్లిక్ ప్లేసుల్లో ఏర్పాటు చేసిన వైన్ షాపులు, బార్ల లైసెన్సులను రద్దు చేయాలన్న నాయకులు




## బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి ఎన్. రాజశేఖర్



అనంతపురము, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు ఆదేశాలతో ఈరోజు అనగా 13-10-2025 వ తేదిన ఆదిమూర్తి నగర్ లో వున్నా ఎస్సీ బాలికల కాలేజీ హాస్టల్, ఎస్సీ బాలికల హాస్టల్ మరియు బిసి బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖి చేసారు. వారికీ అందుతున్న వసతులు, సేవలు గురుంచి విచారించారు. వంట గదులును పరిశిలించారు. జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ సేవలు, మరియు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ గురుంచి జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురము కార్యదర్శి ఎన్.రాజశేఖర్ విద్యార్తులకు వివరించారు. హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## అంగవైకల్యం పునరావాస వైద్య శిబిరం



కూడేరు, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం బ్రాహ్మణపల్లి లెప్రసీ కాలనీ నందు అంగవైకల్య మరియు పునరావాస వైద్యశిబిరం లేప్రోసి కాలనీ బ్రాహ్మనపల్లి కూడేరు పి హెచ్. సి నందు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీమతి బి.జయలక్ష్మి జిల్లా లేప్రోసి ఆఫీసర్ ఈకార్య కార్యక్రమాన్ని సందర్శిండం జరిగినది. అంగవైకల్యంతో వున్నా వారందరికి వైద్య పరీక్షలు నిర్వహించి చికత్స చేయడం జరిగినది. ఉచితముగా మందులు ఇవ్వడం జరిగినది. అదేవిదంగా పూత మందు, కట్టు గుడ్డ ఇవ్వడం జరిగినది. ఈకార్యక్రమానికి జిల్లా నుంచి శ్రీ ఎం నాగన్న పి ఎం ఓ శ్రీ మరియదాస్ డి పి ఎం ఓ రావడం జరిగినది. లేప్రోసి గురించి అవగాహనా కార్యక్రమ నిర్వహించడం జరిగింది. పి హెచ్ సి సిబ్బంది ఏ రవీంద్ర హెల్త్ సూపర్వైజర్, కే చంద్రకళ ఎం యల్ హెచ్ పి శ్రీమతి టీవసుందర ఏ యన్ యం మరియు ఆశాలు పాల్గొన్నారు.

## స్వరాజ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ పై శిక్షణ కార్యక్రమం



ఆత్మకూరు, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో స్వరాజ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు పై శిక్షణ ఇచ్చి సబ్సిడీతో కుట్టుమిషన్లు పంపిణీ ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు హిందూపురం పార్లమెంటు అధికారి శశాంక్ బాబు ఏపిఎం పద్మావతి సిసి చిన్న కొండయ్య పంచాయతీ కార్యదర్శి శిరీష మహిళా సంఘం మండల నాయకురాలు లక్ష్మీదేవి అమ్మ, పంపునూరు నాయకులు వేణుగోపాల్ రెడ్డి తిరుపాల్రెడ్డి ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి తదితరులు ఉన్నారు

## గ్రామాలలో గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన..



పుట్టపర్తి, అక్టోబర్ 13 (అనంత ప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి రాత్రివేళ సమస్యాత్మకమైన ప్రాంతాలలో గ్రామసభలు నిర్వహిస్తూ నేరాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజల భద్రతే ముఖ్యం అంటూ పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.సోమవారం రాత్రి గ్రామాలలో పోలీస్ అధికారులు ,సిబ్బంది పర్యటించి మహిళలు బాలికలపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు సైబర్ మోసాలు, పోక్సో కేసులు ,నూతన చట్టాలు పై గ్రామసభల ద్వారా అవగాహన కల్పించారు.
ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, మోసం జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే డైల్ 1930 కు కాల్ చేయాలని సూచించారు. సాయంత్రం వేళ వాహనాలు తనిఖీలు చేపట్టడంతో పాటు ,రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.
ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం డైల్ 100, 112 నంబర్లను ఉపయోగించుకోవాలి.

## పోస్ట్ ఆఫీస్ మార్పు



రాయదుర్గం, అక్టోబర్ 13 (అనంత ప్రభ) రాయదుర్గం పట్టణ ప్రజలకు, తపాల శాఖ ఖాతాదారులు, వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా ఇదివరకు రాయదుర్గం పట్టణంలోని ఓబులాచారి రోడ్డు వద్ద గల తపాలా కార్యాలయాన్ని దాసప్ప రోడ్డు సెయింట్ పాల్ హై స్కూల్ మరియు అజీజియా షాది మహల్ పక్కన డోర్ నెంబర్ 15- 4- 461- 5-1 భవనంలోకి మార్చబడినది. కార్యాలయం చిరునామా మార్పును గమనించి తపాల శాఖతో సహకరించాలని తపాలా శాఖ ఇన్స్పెక్టర్ పి. మహేష్ మరియు పోస్ట్ మాస్టర్ ఆర్ .సురేంద్రబాబు తెలియజేయడం జరిగింది .

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైవేటు పబ్లిక్ పార్ట్నర్షిప్ విధానాన్ని రద్దు చేయాలి



అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ) బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్. ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పీపీపీ విధానాన్ని రద్దు చేయాలనే నిరసనలో భాగంగా నేడు అనంతపురం జిల్లాకలెక్టరు గారి కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ నందు అనంతపురం జిల్లా బహుజన సమాజ్ పార్టీ అడ్వైజరీ కమిటీ మెంబర్ హరిప్రసాద్ మరియు బిఎస్పీ అనంతపురం నియోజకవర్గం అధ్యక్షులు నరేంద్ర బాబు జిల్లా కలెక్టర్ గారికి విద్యా వైద్యం విధానం గురించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిపిపి (ప్రైవేటు పబ్లిక్ పార్ట్నర్షిప్ ) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ విధానం వల్ల ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ, విద్యార్థులు ఎంబిబిఎస్ సీట్లు దూరమవుతాయి. మరీ ముఖ్యంగా ప్రజలకు వైద్యం కూడా అందలేని పరిస్థితులు ఏర్పడతాయనీ కలెక్టర్ గారికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఈవిషయాన్ని తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెలతామని హామీ ఇచ్చారు....

## సింగల దొడ్డెప్ప కి ఉత్తమ క్లాప్ మిత్ర గా జిల్లా స్థాయి అవార్డు



కదిరి, అక్టోబర్ 13 (అనంత ప్రభ) శ్రీ సత్యసాయి జిల్లా వారి కార్యాలయము నందు, స్వచ్ఛాంధ్ర అవార్డ్స్- 2025 లో భాగంగా కదిరి మండలము, బురుగపల్లి గ్రామ పంచాయతీ నందు క్లాప్ మిత్రగా పనిచేయుచున్న శ్రీ. సింగల దొడ్డెప్ప, వారికి ఉత్తమ క్లాప్ మిత్ర గా జిల్లా స్థాయి అవార్డు రావడము జరిగినది. 06-10-2025 వ తేదీన గౌ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా సదరు అవార్డు ను అందుకోవడము జరిగినది. పై విషయమై జిల్లా కలెక్టరు సదరు క్లాప్ మిత్రను సన్మానించడము జరిగినది. పై కార్యక్రమము లో గౌ జిల్లా పంచాయతీ అధికారి, శ్రీమతి. వై. సమత గారు, మండల పరిషద్ అభివృద్ధి అధికారి, కదిరి శ్రీ కె. పోలప్ప గారు, బురుగపల్లి సర్పంచ్. శ్రీ. జి. భాస్కర్ గారు, పంచాయతీ కార్యదర్శి, శ్రీమతి. యన్. పద్మశ్రీ గారు మరియు క్లాప్ మిత్ర . శ్రీ. యస్. దొడ్డెప్ప గారు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలు దినోత్సవం పురస్కరించకొని టవర్ క్లాక్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ




అనంతపురం, అక్టోబర్ 13 (అనంత ప్రభ) సమాచార హక్కు చట్టం అమలు దినోత్సవం పురస్కరించకొని సమాచార హక్కు పరిరక్షణ సంఘం సమాచార హక్కు చైతన్య వేదిక మరియు ఫైట్ ఫర్ రైట్స్ సంస్థల ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని టవర్ క్లాక్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం అయినది. ఈ ర్యాలీ నందు సమాచార హక్కు జిల్లా అధ్యక్షులు ఎ హొన్నూరప్ప ఫైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కెపి రాజు, సమాచార హక్కు చైతన్య వేదిక అధ్యక్షులు రాయల్ కొండయ్య, సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ నబి రసూల్, వివిధ సంఘాలకు చెందిన నాయకులు మహిళా నాయకులు కమిటీ సభ్యులు మహిళా కమిటి సభ్యులు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయడం జరిగింది. ర్యాలీ అనంతరం కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. 20 సంవత్సరాలు అవుతున్న సమాచార హక్కు చట్టాన్ని సరైన రీతిలో అమలు చేయడం లేదని కోఆర్డినేషన్ కమిటీ కూడా ఇంతవరకు వేయలేదని కాబట్టి వెంటనే కోఆర్డినేషన్ కమిటీ వేసి సమాచార హక్కు చట్టం సరైన రైతులు అమలు అయ్యేటట్లు చూడాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో కోఆర్డినేషన్ కమిటీ వేస్తానని చెప్పడం జరిగింది.

## అనంతపురం జిల్లా అర్చకులు నూతన కమిటీ ఎన్నిక



కళ్యాణదుర్గం, అక్టోబర్ 13 (అనంత ప్రభ) జిల్లా అధ్యక్షులు కులం.ఆచార్యులు ఆ. ఉపాధ్యక్షులు గూగూడు గోపాల్ కోశాధికారులు తిమ్మరాజు, రాయుడు కమిటీ మెంబెర్స్ దాదాపు 40మందిమరియు ప్రతి నియోజకవర్గం లో కమిటీ పటిష్టటత కోసం అక్కడ ఒక కమిటీ అందులో భాగంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో నూతన అధ్యక్షులు పూజారి. తిమ్మప్పను ఉప అధ్యక్షులు గ లక్ష్మిపతి కోశాధికారి గోవిందప్ప,, గంగాధర కవేళప్ప 5మండలాల నుంచి 10మంది కమిటీసభ్యులు

పై కమిటీ లు ప్రతిగ్రామామూలోని అర్చకుని కష్టాలు తెలుసు కొని వాటి పరిష్కరాల దిశగా గ్రామము నుండి మండలానికి మండలం నుండి నియోజకవర్గం నీకి జిల్లాకి రాష్టానికి చేర్చి పరిష్కరానికి శ్రీకారం చుట్టి ప్రతిదీ సాధిస్తూ విజయబాటలోపయనించాలని ఆకాంక్షిస్తూ జై అర్చక జేజే అర్చక

## కల్తీ మద్యం అరికట్టాలి అంటూ మడకశిర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన



మడకశిర, అక్టోబర్ 13 (అనంత ప్రభ) మడకశిర నియోజకవర్గం లో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప, ఆధ్వర్యంలో కల్తీ మద్యం అరికట్టాలి కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్, నారా వారి సారా అరికట్టాలి అంటూ నినాదాలు, కూటమి ప్రభుత్వ నేతల్ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఈరలక్కప్ప గారు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి చంద్రబాబు నాయుడు గారు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారు.. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీనాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కిందివరకూ వీరంతా పంచుకుంటున్నారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోంది..

మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామస్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు, కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డురాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారు..

ఉద్దేశ పూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే. బెల్టుషాపులు టీడీపీ వాళ్లవే. ఇల్లీగల్ పర్మిట్ రూమ్లు టీడీపీ వాళ్లవే. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే. వాళ్లు తయారుచేస్తారు, ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపులద్వారా, మీ బెల్టుషాపుల ద్వారా అమ్ముతారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి.. లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారు. మార్టులు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచారు, ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపెట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్లు తెరిచారు. ఇంత విచ్చలవిడిగా తాగిస్తున్నా సరే,సి ఎజి నివేదికల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదునెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం ₹6,782.21 కోట్లు కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం ₹6,992.77 కోట్లు మాత్రమే వచ్చింది. కేవలం 3.10% వృద్ధి మాత్రమే. ఎక్కడైనా ప్రతిఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదు. అంటే దీని అర్థం, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని, సిండికేట్ల రూపంలో, కల్తీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా అర్థం..

కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీమలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయి. కాని విచారణ, దర్యాప్తు తూతూమంత్రంగానే సాగుతున్నాయి. కారణం, ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీవాళ్లే. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండిఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టుషాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారు. కాని అలా జరగలేదు.. మీ సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా.. ? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ..

నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు బెల్ట్ షాపుల్లో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేయాలి దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా అరెస్ట్ చేయాలి.. నకిలీ మద్యంపై తక్షణమే సిబిఐ దిర్యాప్తు జరిగేలా చూడాలి.. నకిలీ, కల్తీ మద్యం వల్ల చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలను ఆదుకునేలా చర్యలు చేపట్టాలి..

వైన్ షాపుల కేటాయింపులో జరిగిన అక్రమాలు గుర్తించి అనర్హులను తొలగించాలి. మద్యం షాపులను మళ్ళీ ప్రభుత్వం మీద నిర్వహించేల అలాగే మద్యం విక్రయ వేళలు తగ్గించాలి. బడులు గుడులు పబ్లిక్ ప్లేసులలో ఏర్పాటుచేసిన వైన్ షాపులు బార్ల లైసెన్స్ రద్దు చేయమని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఎక్సైజ్ ఆఫీసర్ గారికి వినతిపత్రం అందజేసి డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్య నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి అనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మడకశిర తాలూకా యూత్ వింగ్ అధ్యక్షులు శేషాద్రి, మడకశిర తాలూకా బూత్ కన్వీనర్ మల్లికార్జున, పట్టణ కన్వీనర్ సతీష్, 5 మండలాల నుంచి పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.

తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..

కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..

కావాల్సిన పదార్థాలు..

1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.

తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

## వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది. కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

◉ ఖుస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖుస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖుస్ షర్బత్ తాగాల్సిందే.

◉ శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.


◉ కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

◉ బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.

ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com